

# మౌళిక వసతుల అభివృద్ధి

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**టి మీడియా,డిసెంబర్ 24,మధిర** :ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి, భవిష్యత్తుకు అనుగుణంగా కొత్త రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సీఎం మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో, ముష్టికుంట్ల నుంచి చిరునోముల వరకు రూ. 3 కోట్ల 45 లక్షల అంచనా వ్యయంతో, రాయన్నపేట గ్రామంలో, రాయన్నపేట నుంచి కలకోట వరకు రూ. 3 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్ల పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి ఇందిరమ్మ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. రోడ్ల నిర్మాణాలతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రహదారి నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభమవుతాయని, వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్యం వంటి రంగాలకు కొత్త ఊతం లభిస్తుందని అన్నారు.లి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల అభివృద్ధి అనే దృక్పథంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సిరి గోల్డ్ మర్చంట్స్
# రూ.20 కోట్ల మోసం

**-ఇద్దరు ఖమ్మం బీజేపీ నేతలపై కేసు -రాజకీయ వర్గాల్లో కలకలం**

టి మీడియా,డిసెంబర్ 23,ఖమ్మం: హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సిరి గోల్డ్ మర్చంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో పెట్టుబడుల పేరుతో భారీ మోసం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. పెట్టుబడిదారుల నుంచి సుమారు రూ.20 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేసినట్లు బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు అయింది.ఈ సంస్థలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోసంపూడి రవీంద్ర, బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావులతో పాటు సంస్థ యాజమాన్యంపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు.పెట్టుబడి పెడితే రోజువారీ లాభాలు ఇస్తామని నమ్మించి వేలాది మంది నుండి నగదు, బంగారం రూపంలో పెట్టుబడులు సేకరించిన ప్రమోటర్లు, తర్వాత చెప్పిన విధంగా లాభాలు ఇవ్వకపోవడమే కాకుండా మూల పెట్టుబడులను కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు.

బాధితుల ఫిర్యాదుతో పోలీసులు

సెక్షన్ 316(2), 318(4)లతో పాటుసెక్షన్ 3(5) కింద కోసంపూడి రవీంద్ర, నెల్లూరు కోటేశ్వరరావు సహా సిరి గోల్డ్ మర్చంట్స్ సంస్థ యాజమాన్యంపై కేసులు నమోదు చేశారు.ఈ ఘటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో కలకలం రేపగా, మోసానికి సంబంధించిన పూర్తి వివరాలపై సీసీఎస్ పోలీసులు లోతైన విచారణ చేపట్టారు. పెట్టుబడిదారుల సంఖ్య, ఆస్తుల లావాదేవీలు, బంగారం నిల్వలు, బ్యాంకు ఖాతాలపై అధికారులు దృష్టి సారించారు.ఈ కేసులో మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు వెల్లడించారు.


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 103
పేజీలు : 3

గురువారం, డిసెంబర్ 25, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# నూతన గద్దెలపై వనదేవతల పునఃప్రతిష్ఠ

**- ఆదివాసీ సాంప్రదాయాలకు అనుగుణంగా పూజలు**

**-పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు**



**టి మీడియా,డిసెంబర్ 24,ములుగు:** జిల్లాలోని మేడారంలో నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు పునఃప్రతిషి‘ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా పటిష్టంగా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతో పాటు హాజరై పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

**ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా**

మేడారం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల పునఃప్రతిష్టాపన జరగింది. ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేశారు. రహస్యంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఇవాళ మేడారంలో భక్తులకు వన దేవతల దర్శనాలు నిలిపివేశారు. దర్శనాలకు వచ్చే భక్తులు ఒకరోజు వాయిదా వేసుకోవాలని ఈవో విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే.

ఆదివాసీ జీవన విధానం, సమ్మక్క–సారలమ్మ చరిత్ర. మా అస్థిత్వాలు ఇవన్నీ కూడా శిలలపై చెక్కడం జరిగింది. దీని వల్ల భవిష్యత్తులో మా అస్థిత్వాన్ని ఎవరు ఆక్రమణ చేయకుండా ఇవన్నీ ఉన్నాయి. ఈ అభివృద్ధి పనులను సీఎం రేవంత్? రెడ్డి ఒక యజ్ఞంలా చేస్తున్నారు. కొంతమందికి ఇవన్నీ నచ్చక మా దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. అది తప్పు. ప్రకృతి ఎంత బలంగా ఉంటుందో మా దేవుళ్ల ఆశీర్వాదాలు అలాంటివి" – సీతక్క, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిమేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరను ఈసారి సరికొత్త రూపుతో వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉపక్రమించింది. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు మిగతా 2లో

# మళ్లీ మొదలైన కష్టాలు




**టి మీడియా,డిసెంబర్ 24, మహబూబాబాద్:** జిల్లా మరిపెడ మండలంలో ఒక బస్తా యూరియా కోసం మళ్లీ మొదలైన రైతుల కష్టాలు. మరిపెడ మండల ప్రాథమిక సహకార కేంద్రం సొసైటీ వద్ద యూరియా బస్తాలు ఇస్తున్నారన్న సమాచారంతో బుధవారం తెల్లవారుజామున నుంచి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో బారులు తీరారు. గత వానాకాలం సీజన్ నుంచి మొదలైన కష్టాలు ఇప్పుడు వరకు కొనసాగుతూనే ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం యురియా చెల్లించకపోవడం క్యూలైన్లో నిలుచున్న కొంతమంది రైతులకు యురియా దొరకక అసంతృప్తితో వెనుతిరిగి వెళ్లడం జరిగింది.



## అశ్వారావుపేటలోనూ 'సర్' షురూ

**సర్వే ప్రారంభించిన బీఎల్ఓలు**

**యుద్ధ ప్రాతిపదికన ఓటర్ల జాబితాల పరిశీలన**

**ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ హుస్సేన్**

**టి మీడియా, డిసెంబర్ 23 ,అశ్వారావుపేట**

దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సర్ (ఎస్ఐఆర్ – ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) ప్రక్రియ బుధవారం నుంచి అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రారంభమైంది. ఓటర్ల జాబితా సవరణను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన మేరకు ఈ సర్వే అశ్వారావుపేటలో ప్రారంభించినట్లు ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎస్ఐఆర్ అనేది భారత ఎన్నికల సంఘం చేపట్టిన కీలక ప్రక్రియ అని, అర్హులైన ప్రతి భారతీయ పౌరుడు ఓటర్ల జాబితాలో చేరేలా, అనర్హులు ఎవరూ జాబితాలో లేకుండా చూసేందుకే దీన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలు కచ్చితమైనవి, తాజావి, సమగ్రంగా ఉండాలన్నదే ఈ సవరణ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని 2025 అక్టోబర్ 27న న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ నుంచి ప్రకటించారని గుర్తుచేశారు.

**సర్వే విధానం - ముఖ్యాంశాలు**

బీఎల్ఓలు ప్రస్తుత ఓటర్ల జాబితాతో ఇంటింటి సర్వే నిర్వహిస్తారు.

40 ఏళ్లు నిండిన ఓటర్లు: 2002 ఓటర్ల జాబితాతో పోల్చి అప్పట్లో ఉన్న నియోజకవర్గం, ఓటు హక్కు వివరాలు పరిశీలిస్తారు. పాత ఎపిక్ (ఎలెక్టోరల్ ఫోటో ఐడీ) ఉంటే తెలంగాణ సీఈఓ వెబ్‌సైట్‌లో వెతికి ప్రోజెన్సీ మ్యాపింగ్ చేస్తారు.

40 ఏళ్ల లోపు వారు : తల్లిదండ్రులు/తాత- నానమ్మలు 2002 జాబితాలో ఎక్కడ ఉన్నారో ఆధారంగా మ్యాపింగ్ చేస్తారు.

ఫోటో, చిరునామా, లింగం తదితరాల్లో తప్పులు ఉంటే ఫారం – 8 ద్వారా సవరణ నమోదు చేయాలి.

గుర్తించిన తప్పులను ఈ నెల 26 సాయంత్రం వరకు సంబంధిత సూపర్వైజర్ కు తప్పనిసరిగా తెలియజేయాలని బీఎల్ఓలకు ఆదేశాలు జారీ చేశారు.

గుర్తింపు పత్రాలు (ఏదైనా ఒకటి సరిపోతుంది)

పాస్ పోర్ట్- కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ లేదా పీఎస్‌యూ ఉద్యోగుల ఐడీబీ 1 జూలై 1987కు ముందు జారీ చేసిన ప్రభుత్వ/స్థానిక సంస్థలు/బ్యాంకులు/ఎల్ఐసీ ఆధారాలు- జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, గుర్తింపు పొందిన బోర్డు/విశ్వవిద్యాలయ విద్యా ధ్రువీకరణబీ స్థిర నివాస ధ్రువీకరణ, అటవీ హక్కుల పత్రం, జాతీయ గుర్తింపు కార్డు, స్థానిక అధికారులు జారీ చేసిన కుటుంబ గుర్తింపు, ప్రభుత్వం జారీ చేసిన భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రం.

బీఎల్ఓలకు అవసరమైన పత్రాలు చూపించి సర్వేకు సహకరించాలని ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ హుస్సేన్ ప్రజలను కోరారు.

## వినియోగదారుల హక్కులను కాపాడాలి

**టి మీడియా, డిసెంబర్ 23 , కొత్తగూడెం**

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్‌వర్డ్‌లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ, కస్టమర్ కేర్ నెంబర్‌ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా చెల్లింపుల పట్ల వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని, వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు, కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

## క్రిస్మస్ కు ముస్తాబైన చర్చీలు



### చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

**టి మీడియా,డిసెంబర్ 24, మధిర :** క్రీస్తు జయంతి సందరరేగా మధిరలో చర్చిలను ముస్తాబు చేశారు. క్రైస్తవులు పలు చర్చిలకి రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏసుక్రీస్తు జన్మదినమైన డిసెంబరు 25న క్రైస్తవ సోదరులు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. అంతేకాకుండా ఏసుక్రీస్తు అర్ధరాత్రి పశువుల పాకలో జన్మించినందున ప్రతి చర్చి ముందు పశువుల పాకను ఏర్పాటు చేసి ఏసుక్రీస్తు పుట్టుకకు సంబంధించిన చిత్రాలను ఏర్పాటు చేశారు. ఏసుక్రీస్తు పుట్టినప్పుడు నక్షత్రం కనిపించింది. దీనికి గుర్తుగా క్రైస్తవ సోదరులు తమ తమ నివాసాలపై విద్యుత్ కాంతులతో క్రిస్మస్ ట్రీని, స్టార్ ను ఏర్పాటు చేసుకొని పండుగ ఉత్సవాలను ప్రారంభించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులందరూ నూతన దుస్తులను ధరిస్తారు. దీంతో గత వారం రోజుల నుండి బట్టల షాపులు క్రైస్తవులతో కిటకిటలాడుతున్నాయి. ఏసుక్రీస్తు అర్ధరాత్రి జన్మించడంతో ప్రతి చర్చిలో డిసెంబరు 24 అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేసుకొని ఏసుక్రీస్తు యొక్క బోధనలను చర్చి ఫాదర్లు పాస్టర్లు ప్రజలకు వాక్యోపదేశం చేస్తారు. పట్టణంలోని ఆర్సిఎం చర్చి, సిఎస్ఐ చర్చి, తెలుగు బాప్టిస్ట్ చర్చి, హొసన్నా, క్రీస్తు సంఘం, పెంతుకోస్తు, హెబ్రోను, దహించు అగ్ని, దైవ స్వరూపి, బైబిల్ మిషన్ తదితర ప్రధాన సంఘాల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

బయ్యారం ఆర్.సి.యం చర్చిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు ప్రత్యేక పూజల లో పాల్గొంటారు

అదేవిధంగా బయ్యారం గ్రామంలో ఉన్న ఆర్.సి.యం చర్చిలో జరిగే ప్రత్యేక ప్రార్థనలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మల్లు నందిని దంపతులు ప్రతి సంవత్సరం లాగానే హాజరుకానున్నారు.అదేవిధంగా ఆయా గ్రామాల్లో ఉన్న ముఖ్యమైన నాయకులు పాల్గొని క్రీస్తు జయంతి సందరరేగా కేకులు కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియజేసుకుంటారు.

## వామన రూపుడైన వరాల రామయ్య

**భద్రగిరిలో వైభవోపేతంగా**

**సాగుతున్న అధ్యయనోత్సవాలు**

**నేడు పరశురామావతారంలో దర్శనం**

**టి మీడియా, డిసెంబర్ 23 , భద్రాచలం**

బలి చక్రవర్తి గర్వాన్ని అణిచేందుకు వెలసి మూడడుగుల స్థలాన్ని కోరి రాక్షసరాజుకు గర్వభంగం చేసిన వామనావతారంలో దర్శన మిచ్చిన భద్రాద్రి రామయ్యకు భక్తులు జేజేలు పలికారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు బుధవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా సీతాలక్ష్మణ సమేతుడైన రామయ్య స్వామిని వామనావతారంలో అలంకరించారు. ఆలయం నుంచి ఊరేగింపుగా మహిళలు కోలాట ప్రదర్శనల నడుమ మిథిలా స్టేడియానికి తీసుకొచ్చి అర్చకులు ఆశీర్వచనాలు అందజేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం వామనావతారంలో దర్శనమిస్తున్న స్వామివారు, పక్కన ఆళ్వార్లు స్వామివారికి తిరువీధి సేవ జరిపి తిరిగి ఆలయా నికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, ఏఈవో శ్రావణ్‌కుమార్, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, వైదిక పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు పరశురాముడిగా..**

వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా స్వామివారు గురువారం పరశురామావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీ మహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి పుత్రుడిగా జన్మించి పరశురాముడు (భార్గవరాముడు) అని పిలవబడుతూ దుష్టులైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను 21 సార్లు దండెత్తి సంహరించి ధర్మాన్ని స్థాపించాడు. శుక్ర గ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శిస్తే శుభ ఫలితాలు పొందుతారని ప్రతీతి.

**పర్ణశాలలో**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా 5వ రోజు బుధవారం పరశాల రామయ్య వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున ఐదు గంటలకు గోదావరి జలాలతో ఆలయ సంప్రోక్షణ అనంతరం గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి బి.శ్రీనివాస్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు నలదీగల నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పవర్ ప్లాంట్ ఉద్యోగుల ఔదార్యం

**-దుప్పట్లు, స్వెటర్లు, ప్లేట్లు, పలకలు పంపిణీ**

**టి మీడియా, డిసెంబర్ 23 ,మణుగూరు:** మండలంలోని మారుమూల గిరిజన గ్రామం విప్పలగుంపులో మంగళవారం భద్రాద్రి పవర్ ప్లాంట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నెలకొల్పిన హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు గ్రామస్తులపై ఔదార్యం చూపారు. చలికాలంలో గజ గజా వణుకుతున్న చిన్నారులు, వ ృద్ధుల పరిస్థితిని గమనించి గ్రామస్తులకు దుప్పట్లు, స్వెటర్లు, చిన్నారులకు ప్లేట్లు,పలకలు పంపిణీ చేసి తమ సేవానిరతినీ మరోసారి చాటరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి పవర్ ప్లాంట్ చీఫ్ ఇంజనీర్ భూక్యా బిచ్చన్న హాజరయ్యారు. ముందుగా గ్రామస్థులు ఆయనకు ఆదివాసీ సాంప్రదాయంలో కొమ్ము, కోలాట న ృత్యాలతో స్వాగతం పలకగా, మహిళలు పూలవర్షంతో స్వాగతించారు. ఈ సందరరేగా సభావేదికపై ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కుంజా శ్రవణ్ కుమార్, సామజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి, సామాజిక సేవకులు కర్నె బాబురావు మాట్లాడారు. అనంతరం చీఫ్ ఇంజనీర్ బుచ్చన్న మాట్లాడుతూ, సమాజ అభివ ృద్ధిలో హెల్పింగ్ హాండ్స్ టీం సభ్యుల కృషిని ప్రశంసించారు. విప్పల గుంపు గ్రామాన్ని సందర్శించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు.తాను కూడా నిరుపేద కుటుంబం నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ



ఈరోజు బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ గా బాధ్యతలలో ఉన్నానని, ప్రతి పేదింటి బిడ్డ కష్టాలు తనకు తెలుసునన్నారు. బీటీపీ ఎస్ ఉద్యోగులు విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉన్న, సామాజిక కోణంలో తోటి వారికి సహాయం అందించేందుకు ముందు వరుసలో నిలవడం సంతోషకర మన్నారు. ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని, హ్యాండ్స్ టీం సభ్యులు సహాయాన్ని అందించేందుకు ముందు వరుసలో గ్రామస్తులకు హామీనీచ్చారు. అనంతరం విప్పలగుంపు, ఎస్టీ కాలనీలకు చెందిన 90 కుటుంబాలకు ప్రతి ఇంటికి మూడు రగ్గులు, చిన్నారులకు స్వెటర్లు, మంకీ క్యాప్స్ ను పంపిణీ చేశారు.గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఆయన చిన్నారులకు పలకలను, భోజన ప్లేట్లను, గ్లాసులను, బోర్డును, సీలింగ్ ఫ్యాన్, ప్యూరిఫై వాటర్ ట్యాంకును పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రానికి కావలసిన మౌలిక వసతులను అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రహరీ, రేకులు, ఇతర అవసరాలను గుర్తించి అంచనాలను రూపొందించా లని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు, పవర్ ప్లాంట్ ఏడిఎ, డివి జనల్ ఇంజనీర్స్, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, విప్పల గుంపు గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.